- శ్రీ షణ్ముఖ దండకమ్ -



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

శ్రీ షణ్ముఖ దండకమ్

ఓం శ్రీ సుబ్రహ్మణ్యం, స్థూల సూక్ష్మ ప్రదర్శకాయం, ప్రకీర్తి ప్రదాయం, భజేదుర్ధరాయం, భజేహం పవిత్రం, భజే శివతేజం, భజే స్థాపకాయం, భజే ప్రసన్న రూపం, భజే రయామయివటంచున్ ప్రభాతంబు, సాయంత్రం మున్నీదు దివ్యనామ సంకీర్తనల్ జేసినన్, నీ రూపు వర్ణించి, నీ మీదనే దండకం బొక్కటిన్ జేయనూహించి, నీ దివ్య గానంబు కీర్తించి, నీ దాసదాసుండనై శివభుక్తండనై నిన్ను నే గెల్చెదన్, నీవు దయాదృష్టిన్ జూచితే వేడుకల్ జేసితే, నా మొరాలించితే, నన్ను రక్షించితే శివపార్వతీ ప్రియ పుత్రాయ నిన్నెంచ నేనెంత వాడన్, కరుణా కటాక్షంబున జూచితే దాతవై బ్రోచితే, తొల్లి షణ్ముఖుండవై, కార్తికేయుండవై, శివాహ్వానాన్ని మన్నించి, కైలాసమునకున్ బోయి దేవసైన్యాధ్యక్షుండవై, కీర్తిమంతుడవై, చిత్ర బర్హిణ వాహనుండవై, పార్వతీ పరమేశ్వరాశీస్సులన్ బొంది,

కార్యసాధకుండవై, నీ వీర పరాక్రమంబులన్ జూపి, అమరులకున్ అభయమున్నిచ్చి త్రైలోక్య పూజ్యుండవై, ముప్పది మూడు కొట్ల దేవతలకున్నిష్టుండవై, తారకాసుర సంహారివై, శోణిత పురంబుపై దండయాత్రన్ ప్రారంభించి పురంబు ముట్టడించి. రణభేరుల్ మ్రోగించ, విశాఖునిన్ రాయబారిగా ఆ యసుర పురంబుకున్ బంపి, తారకాసురుండు రెట్టించి హెచ్చించి నాగ్రహంబుతో నీ మీదకున్ దండెత్త, నీ వప్పుడే శివపంచాక్షరిన్ జపించి మంత్రించి, నీ దివ్య తేజంబునన్ జూప తారకాసురుం డచ్చెరువంద, అమితోత్సాహుండవై పాశుపతాస్త్రమున్ ప్రయోగింప, దైత్యులంతటన్ కకావికలై పోవునట్టి సమయంబునన్, తారకాసురున్ ధృంచ, నా దుష్టుడున్ పునర్జీవించి బాధనొందింపగా, నాతని కంఠమందున్న శివలింగమున్నీవుచ్ఛేదించి ఆ యసురునిన్ లోకంబు లానందమై యుండ నీ దివ్య తేజంబు సమస్త లోకంబులన్ ప్రసరింప వేల్పులందరున్ వేనోళ్ళ బొగడంగ త్రిమూర్తులన్

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

హర్షించి, మోదంబునన్ నీకు కళ్యాణమున్ జేయబోవంగ, దేవసేనన్ బెండ్లాడి సుఖంబునుండన్ నీవు శ్రీ వల్లినిన్ జూచి మోహింప ఉమామహేశ్వరుడయ్యది గ్రహించి వైభవోపేతంబుగా శ్రీ వల్లిన్నిచ్చి వివాహంబుజేయ, శ్రీ శివామోదంబుగా నిన్ను నే సేవించి నా కుఝ దోష నివారణకున్ నిన్ ప్రార్థింప, ఆమోదంబు దెల్పి నన్ బాయవే, అష్టైశ్వర్య సామ్రాజ్యముల్ గల్గవే, నీవే సమస్తంబుగా నెంచి ఈ దండకంబున్ పఠించుచున్ శివ్వరాయుంచున్ శివతేజంబునన్ వెల్గుదువో వీర సుబ్రహ్మణ్యేశ్వరా! నీదు నామంబు స్మరించినంతన్ అంగారక గ్రహదోష నివారణన్ జేసి నీ దివ్య రూపంబునుం జూపి హృదయాంత రంగయటంచున్ నన్నేలు నా స్వామి ఓ సుబ్రహ్మణ్యేశ్వరా! తారకాసుర సంహారా! దేవసేనా శ్రీ వల్లీసనాథా! నమస్తే నమో కుజదోష నివారకాయ నమస్తే నమస్తే నమః


– – – = – – –

// ఇతి శ్రీ సుబ్రహ్మణ్య దండకమ్ సంపూర్ణమ్//

– – – = – – –

Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.-944 044 9650, 994 994 1430)